


శ్రీ రంగా & చిత్రాంజలి వారి

శ్రీకృష్ణ మహిమ

మాటలు-పాటలు: అనిసెట్టి   దర్శకత్వం: పి. సుబ్రహ్మణ్యం

: నటీనటులు :

శాంతారావు, వి. సుకుమార్, కె. శ్రీధర్, గోపీనాథ్

యస్. పి. పిళ్ళై, తిక్కూరిసి

కీ॥ శే॥ సి. యస్. ఆర్. ఆంజనేయులు.

కుశల కుమారి, కుమారి, శాంతి, అంబిక, పంకజం

వసంతకుమారి, బేబీ వినోదిని, బేబీ విలాసిని.

: నాట్యం :

కమలాలక్ష్మణ్, రాధ, జ్యోతి

నేపథ్య గాయకులు :

పి. బి. శ్రీనివాస్, జయదేవ్, పి. లీల, ఎ. పి. కోమల

వసంత & బృందం

మాటలు — పాటలు :

అనిసెట్టి సుబ్బారావు

సంగీతం :

బ్రదర్ లక్ష్మణ్, వేలూరి

నిర్మాతలు :

టి. బ్రహ్మానందరెడ్డి, కె. జె. మోహన్

దర్శకత్వం :

పి. సుబ్రహ్మణ్యం

కథా సంగ్రహం

ఆకాశవాణి పలికింది !

దేవకి అష్టమ పుత్రుడు కంసునికి అగర్భశత్రువౌతాడని. కంసుడు ఆగ్రహోదగ్రుడైనాడు. దేవకీ వసుదేవులను బంధించి, వారికి జన్మించిన ఏడుగురు బిడ్డల్ని వధించాడు.



అష్టమ పుత్రుడు శ్రీ కృష్ణుడు కంసుని బారినుండి తప్పించుకుని వ్రేపల్లెలో సుఖంగా పెరిగాడు.

శ్రీ కృష్ణుని బాల్యలీలలు అత్యద్భుతాలు, ఆత్మానందకరాలు.

అతడు గోపికల ఇండ్లనుండి వెన్న, పాలు దొంగిలించాడు.

పూతన, తృణావర్తులను సంహరించాడు.

[illegible], [illegible] ఘనకార్యాలను, తన అవతారాలను [illegible] దివ్యలీలలు చేశాడు.

కాళీయ మర్దన గావించాడు.

కంసుణ్ణి సంహరించాడు.

కృష్ణుడు, రుక్మిణి [illegible] అష్టమ పుత్ర [illegible]

కుచేలుడు ఇరవైఎనిమిదిమంది బిడ్డలతో గర్భదారిద్ర్యం అనుభవిస్తున్నా, కృష్ణనామాలను ఆలపిస్తూనే కాలంగడిపేవాడు. శిశుపాలుడు వివాహమాడనెంచిన రుక్మిణిని, స్వయంవరానికివచ్చిన శ్రీ కృష్ణుడు తీసుకుని పోయాడు.

శిశుపాలుని ఆగ్రహం మితిమీరగా, అది కృష్ణభక్తులందరికీ ఆపత్కరమైంది. శిశుపాలుడు ఎన్నిబాధలకు గురిచేసినా కుచేలునిలో కృష్ణభక్తి సమసిపోలేదు. కాని, ఆభక్తే అతనికి కఠోరపరీక్ష అయింది. అతని భార్యాబిడ్డలూ అష్టకష్టాల పాలైనారు. ఆఖరికి కుచేలుడు ద్వారకకు వెళ్ళి కృష్ణదర్శనం పొందాడు.

తనబాల్యమిత్రుని అత్యధిక ప్రేమతో సన్మానించాడు కృష్ణుడు.

ఆ సన్మానంతో పరవశమైన కుచేలుడు తన కుటుంబానికి సహాయం చెయ్యమని అడగటంకూడా మరచి తిరిగివెళ్ళాడు.

కాని సర్వాంతర్యామి, సర్వశక్తి ప్రదాతయైన కృష్ణుడు తన మిత్రుని మరచిపోలేదు. కుచేలునికి భోగభాగ్యాలు ప్రసాదించాడు!

కృష్ణ మహిమ నిరూపించాడు.





పాటలు

...•—

పాట నెం. 1

పాడినవారు: పి. లీల & ఎ. పి. కోమల

ఇద్దరు : విక్రమ రాజేంద్ర
వీరవిహారా !
చక్రవర్తి కులచంద్రా !
రాజ

ఒకామె : దివ్యుల దునుమాడీ
రంభనుకూడీ

ఇద్దరు : భువనమ్మె కంపింప – పాపుల్ద్రుంచీ
సంతతం అనంతలోకం చరియించెదు
జగతినెల్ల ఏకధాటి నడిపించు ॥విక్రమరాజేంద్ర॥

ఇద్దరు : కన్నులతో హృదయము కలిపితిరా
సురనారి పిల్చె పలుకర హృదయ హారా
ముదమారంగ రారా ధీరా
" ప్రియా కన్నులతో హృదయము కలిపితిరా !

ఒకామె : అతి సుకుమారా

2వఆమె : అవని విహారా

ఇద్దరు ; కానవా ఈచెలి మోహం
ప్రియా కనులతో హృదయము కలిపితిరా !
రూపందం నా పలుకందం – నీ
కానందం ఇదియేరా
సుఖమతి నీవే
సురపతి నీవే
సకల జగత్పతి నీవే
ప్రియా కనులతో హృదయము కలిపితిరా ॥

ఒకామె : పరమానందం
పరమానందం
మల్లెలు నవ్వే
పుష్పాడులే రువ్వే
మధు వసంతమే కన్నులవిందు
మధు వసంతమే కనులవిందు

2వఆమె : చిన్నవారి మానసమే స్నేహముకోరే
లోకం ఆనంద స్వర్గసీమగ మారే !
వలపిస్తాం, మురిపిస్తాం – ఓ

ఒకామె : పిల గాలి పూలబాల మోహములానే
కానలేవా నేటిలోకం కన్నులవిందు
ఆనందం ఈ జగమందం – ఓ

ఇద్దరు :- పరమానందం
పరమానందం ...
మల్లెలు నవ్వే
పుష్పాడులే రువ్వే
మధు వసంతమే కనులవిందు
మధు వసంతమే కన్నులవిందు

పాట నెం. 2 పాడినవారు : పి. లీల

అరే దయాశూన్య దానవరాజా
భవిష్యమ్ము నాపగల వారెవరూ
నీ విరోధి పుడమియందె జనించు
నీ మృత్యువానాడు సత్యమౌ లే – సత్యమౌ లే.

పాట నెం. 3 పాడినవారు : జయదేవ్, బి. వసంత & బృందం

నందగోపుని తపముపండే సుందరకృష్ణా !
వెలసినావు గోకులాన శ్యామలవర్ణా !

జన్మించె ముద్దైన చినవాడు తన
చూపుతో భువనమ్ము నూపువాడు!
అందాలు చిందేను ఆశతీరా ఆశతీరా
చిన్నారి చిరునవ్వు కానతేరా!
వ్రేపలె ఈనాడు శోభమీరె
చిన్న పెద్ద నాట్యమాడినారే
గోపాలకృష్ణయ్య జన్మనేడె
ఆనందం దీపించ ఆడుకుందాం!
పన్నీరు చల్లండి పడుచులారా — జయ
హారతుల నివ్వండి అమ్మలారా!
కలకాలం వర్ధిల్లు పుణ్యమూర్తి — అని
దీవించుకుందాము ప్రేమమీరా
నందగోపుని తపముపండే సుందరకృష్ణా!
వెలసినావు గోకులాన శ్యామలవర్ణా!

పాట నెం. 4 పాడినవారు: పి. లీల, ఎ. పి. కోమల

కృష్ణా! నాముద్దుకృష్ణా! నిదురించు
నిర్మలవదనా! జో జో జో,
నీవు వెలసియుండు
ఇల్లే పావనమ్ము
అమృత సదనా జో జో జో
మల్లెల తావులు వీచేనవ్వులు
హృదయమ్ములన్నీ ఊచేను!
పున్నమి వెన్నెల వెదజల్లు చూపులు
మాకు దీపాలె వెలిగేను!
నా పుణ్యరాశీ వెలసేను — నవ
శోభను పొందే మా ఇల్లు!
అమృతమే కురియు ఆనందం విరియున

మా జీవితాలే విలసిల్లు !
మా చిన్నికృష్ణుని కానలేను !
మదిలో వేదన మనలేను !
మృత్యువురాదు బ్రతుకే మొసాగదు
మా తండ్రి దిగులూ మాసిపోదు
మా నీలవర్ణుని కానలేను
మదిలో మదిలో వేదన మనలేను
మృత్యువురాదు బ్రతుకే మొసాగదు
మాతండ్రి దిగులూ మాసిపోదు
ఒకసారి నాముద్దుబిడ్డను చూసే
భాగ్యానికే నోచనేమో !
అమ్మా యనినన్ను అనువారేలేరు
ఈ బాధ ఏశాప ఫలమో

పాట నెం. 5 పాడినవారు : వి. వసంత

కలయో వైష్ణవమాయయో ఇతర సంకల్పార్థమో సత్యమో
తలపన నేరకయున్నదాననో యశోదాదేవిగానో పరస్థలమో
బాలకుడెంత ఈతని ముఖస్థంబై యజాండంబు ప్రజ్వలమై
యుండుటకేమి హేతువో మహాశ్చర్యంబు చింతింపగన్.

పాట నెం. 6 పాడినవారు : వసంత & బృందం

కృష్ణా ! ముకుందా ! వనమాలీ ! రాగమురళీ ! ఓ !
అందరు : ప్రణయమె పొంగి పొరలెగదా
ప్రియమురళి గోపాలా మధురమె నీలీలా !
మురిపించెరా హాయి వలపించెరా
మధుమాస విలాసము కానవా . మాధవా
ఆశలు గొలిపే పిల్లనగ్రోవి
నీ చెలిరాధనె పిలిచినరేయీ

శ్యామలవర్ణా నా ప్రియకృష్ణా !
వెన్నెల ఊయల లూగెనయా !
పొంగే యమునలో ఓ కనులాడే
సంపెంగ పొదలో సరసము లాడే
నందకుమారా నవనీతచోరా
బృందావనమే నవస్వర్గమ్మో !

అందరు : తరుణీ మనోహరా
కరుణా హృదంతరా
యమునాతీర విహారా

రాధ : ప్రణయలోల
ప్రేమయె నీలీలా !
రాధా హృదయ మందె
ఆరాధించేనురా !

అందరు : అభినవ సుధాకరా
శుభంకరా మనోహరా !

పాట నెం. 7 పాడినవారు : ఎ. పి. కోమల

లతలు నిన్నే తలంచు
నదులు నిన్నే స్మరించు
కారుచీకటులు నాయందు ఆవరించు
పగలూ రేలూ నా మనసే మథించు
ప్రాణమిత్రు వీడుకోలి వేనా కృష్ణా !
సఖుని కానలేవా గోపాలా
నన్నువీడినావా
కలను ఇలను కానలేని గాఢానురాగం
కలవరించు చెలికానీ కన్నీరయ్యేనో
నను విడనాడవనీ ఆశింతు కృష్ణా !
కనులార నినుచూడ కాంక్షించలేనా

హృదయవేదనయే స్నేహితఫలమౌనా
నీకై విలపించే ఆర్తుల మరచేవా
సఖుని కానలేవా
నన్ను వీడినావా
నన్ను వీడినావా
కృష్ణా! కృష్ణా! కృష్ణా!
నందకుమారా
అరవిందహార
వందిత జన మందారా
నళిన నయన జగదేక సుందరా
నానా రూప విహారా!
సృష్టిస్థితిలయ కారణ పూరుష
సర్వచరాచర నాథా
హరి హరి హరి హరి కృష్ణా!
హరి హరి హరి హరి కృష్ణా! కృష్ణా!

పాట నెం. 8

పాడినవారు : వి. బి. శ్రీనివాస్, పి. లీల, ఏ. పి. కోమల & బృందం

అందరు : మాయామాధవ గోపాలా
నీవే శరణం దేవా!
మాయామాధవ గోపాలా!
సుశీల : మురళీధరా కృష్ణ కరుణానిధీ
శరణంటిమీ నీపదసన్నిధీ!
కుచేల : ఈ ఇలకే నీవు కర్తవుగాదా
దీనుల గాంచవా దేవ దేవా!
కుచేల : నీ మహిమలనే ఎదనూహించి
నీ తిరునామం సేవించినానే
నీదు కథలే పాడితినయ్యా

ధన్యుడనే అలినీలవర్ణా !

సుశీల : అద్భుతమా నీ లీలలుకానా
కన్నులు చాలవు కరుణావిలాసా

సు. శీ॥ | : సురనాయకుడై నరులకు నరుడై
కుచేల | మిన్నూ మన్నూ బ్రోచే దేవా !

పాట నెం. 9 పాడినవారు : పి. బి. శ్రీనివాస్

అచ్యుతమ్ కేశవమ్ రామనారాయరామ్
కృష్ణదామోదరమ్ వాసుదేవమ్ భజే
శ్రీధరమ్ మాధవమ్ గోపికావల్లభమ్
జానకీ నాయకమ్ రామచంద్రం హరీం !

పాట నెం. 10 పాడినవారు : పి. బి. శ్రీనివాస్

దేవుని సన్నిధి ఓకటే భువిలో
జీవుల పెన్నిధిరా
ఇహాపర సుఖదము తరుణోపాయం
ఇదె సంసార విమోచనమార్గం
ఈ ఇల జీవులు అతిదుర్బలురూ
ఆశకులోంగి బానిస లౌదురూ
ఒకటేసత్యం భక్తియె నిత్యం
మహిమే మాయ నాటకరంగం
మనిషికి బ్రతుకంత వీడని దాహం
కోరును అనుక్షణం భాగ్యం భోగం
జీవితమే మోహాల పంకిలం
అంత్యక్షణానా అది విశదమ్మౌ
న్యాయమూ నీతి ధార్మిక నిరతి
కాంచని నరులకు కలదాసద్గతి
నిర్మల జీవికి కర్మయె లక్ష్యం
కర్మఫలం సర్వేశు ప్రసాదం

పాట నెం. 11 పాడినవారు : ఎ. పి. కోమల

వరములే కోరితినా !
సిరులనే ఆశించేనా !
నిత్యం నీ సేవలో
కాలం గడిపితినే
హృదయంలో శోకజ్వాల రగిలించెదవో
నా ప్రాణపతినే బాధింతువో కృష్ణా !
నిను వేడు దీనులకు
న్యాయమ్మిదేనా !
నానాథుడేనాకు
దూరమ్మయేనా !
దేవా ! కనవేలా
కన్నీరే అబలా గతియౌనా !
కృష్ణా ! దేవా ! కనవేలా !
అసహాయ జీవులకు
అందవు నీవైనా
వేదనపాలు జేసీ
విడిచెద వేలనో !
నా ప్రాణపతిలేసీ
జీవితం నాకేలా
చావే శరణు శ్రీకృష్ణా ! కృష్ణా ! కృష్ణా !

పాట నెం. 12 పాడినవారు : పి. బి. శ్రీనివాస్

ఎన్నినాళ్ళ కెన్నాళ్ళకో
భగవంతుడు ఈ భక్తునికే
దర్శనం ప్రసాదించునట – ఎంతపుణ్యమో ఎంతభాగ్యమో
సిరులతూగు శ్రీ కృష్ణుడు

చూడవచ్చు ఈ నిరుపేదను
కౌగలించి అభిమానంతో గారవించునో — నా
కలలు పండునో !

గురుకులం నాటి స్నేహం
మరచి ఆ నృపరాజు
ఎవ్వడో ఈతడనిన ఏమౌదునో
అసహాయు లాపదలందు
అయినవారి సాయమర్థముగ
అంతకంటె ఆత్మక్షోభ ఏమున్నది.

పాట నెం. *13* పాడినవారు : పి. బి. శ్రీనివాస్ బృందం

కుచేల : హే ద్వారకానాథా
హే దయా సింధో
హే దామోదరా !
ఓర్పువహించి పాదచారినై
కోరివచ్చితిని గోపాలా
ప్రాంగణాన నను పొమ్మని పలికిరి
మిత్రుని మొరనాలించవో
నీ అంతఃపుర సౌఖ్యమందునా
దీనుల ప్రార్థన వినలేవో

అందరు : గోపా... ! హరిగోపాలా
గోకుల పాలక గోపాలా
గోపాలా ! హరి గోపాలా !

కుచేల : ఎన్నివేళ్ళకో ప్రీతితో
నిన్ను కనగోరితినే
ద్వారపాలకులె హృదయశూన్యులై
తరల పొమ్మనిరి శ్రీకృష్ణా !

సఖుని కానగా జాస్యమేలా
కరుణామూర్తి ! గోపాల
అందరు : గోపాలా ! హరిగోపాలా
గోకుల పాలక గోపాలా
గోపాలా హరి గోపాలా !

పాట నెం. *14* పాడినవారు : పి. లీల, ఎ. పి. కోమల

ఇద్దరు : అతివిశాల
మతి గంభీరం
అమరనాథు హృదయమూ
అవని జనుల
బ్రోచు దేవుని
స్నేహమెంతో పావనం !
రుక్మిణి : సన్నుతితో సకల భక్తుల
బ్రోచెడి కరుణాలయం
సత్యభామ : అందమౌ చిరునవ్వు నవ్వి
భువనమే సమ్మోహనం
రుక్మిణి : గోపిక బృందమంత వలపించు
కోమల ప్రేమ పాశమూ
సత్యభామ : తాను వొంటిగ మన్నుతిన్నపుడూ
అమ్మ కనులకే మోసమూ
రుక్మిణి : భక్తకోటిని బ్రోచి పాలించు
శక్తి కృష్ణ విలాసమూ !

— స్వరాలు.

పాట నెం. 15

రచన : అనిశెట్టి   పాడినవారు : పి. బి. శ్రీనివాస్

క్రూరమైన దారిద్ర్యంతో
పోరలేని నిర్భాగ్యుడనై
ప్రాణమిత్రు అండను చేరా కోరితిగాదా !
వేదనతో క్రుంగి కృశించి
వేయి కసులతో అనుక్షణమూ
వేచియుండు సంసారమునూ మరచితిగాదా
పతివ్రతా ఆ ఇల్లాలే
పసులున్న పసికందులనూ
పోషించలేకతానూ తల్లడిల్లెనేమో !
ఆ ప్రమిత్రు సత్కారంతో
ఆత్మీయుల విస్మరించి
అపరాధినైతిని దేవా
ఆశ్రితపాల
మునిగంభీరం
అమరనాదు హృదయంగమూ
కృష్ణమహిమ కనిన నిరా
ధన్యమౌను జీవితం

— శుభం —

మా తదుపరి చిత్రం

ఇందిరా రమణా పిక్చర్సు

సత్యమే జయం

ప్రముఖ తారాగణంతో

డిస్ట్రిబ్యూటర్సు

ఆంధ్ర : అరుణా - ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ.

సీడెడ్ : శ్రీ లలితా పిక్చర్సు, గుంతకల్.

నైజాం : మేఘదూత్ మూవీస్ - హైదరాబాద్-16.

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2 (ఫోన్ : 4062)